# లోకేష్‌ని కలిసిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌గా నియమితులైన అనంతరం తొలిసారిగా లోకేషన్ కలిసి వక్ఫ్ బోర్డు విషయాలపై పలు అంశాల గురించి వారు చర్చించారు. అనంతరం నెల్లూరు జిల్లా మత్స్యకారుల పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్ అబ్దుల్ జలీల్ ఉన్నారు.

## రాష్ట్రంలో విద్యారంగ సమస్యల సాధనకు కృషి




**నెల్లూరు,అక్టోబరు4 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తామని తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఏపీ వైఎస్ఆర్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన వైఎస్ఆర్‌టిఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్నీ జిల్లాల్లో కమిటీలను ఏర్పాటుచేసుకుని రానున్న మూడు నెలల్లో సంస్థాగతంగా పరిష్టపరచుకోవాలని సూచించారు. స్థానికంగా ఉన్న అధ్యాపకుల సమస్యలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వలన ఇబ్బందులను పడుతున్న అధ్యాపకులకు అండగా ఉంటేలా నాయకత్వాన్ని ఎంపిక చేసుకుని స్థానికంగా బలంగా తయారౌవాలన్నారు. స్థానికంగా ఏర్పడిన కమిటీ నాయకలు ఉపాధ్యాయులకు ఎ సమస్య వచ్చినా వెంటనే ఎంఈఓ, డిఈఓలతో మాట్లాడి న్యాయం జరిగేలా చూడాలని అవసరమైతే రాష్ట్ర కార్యవర్గం నుండి అటువంటి వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే చట్ట సభల్లో దానిని చర్చించి పరిష్కరించేందుక కృషిచేస్తామన్నారు. అనంతరం వైఎస్ఆర్‌టిఏ సభ్యులు ఎమ్మెల్సీని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావుకు శుభాకాంక్షలు

**కందుకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యరావు తాడేపల్లిలోని లిడ్ క్యాప్ ఆఫీసు నందు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు.




## జిల్లా పంచాయితీ నూతన అధికారిగా శ్రీధర్, బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పంచాయితీ, అధికారిగా లక్కిరెడ్డి శ్రీధర్ శుక్రవారం డిపిఓ కార్యాలయంలోని తమ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ విజయవాడ సిఈఓగా గత ఐదు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఎల్. శ్రీధర్ ప్రభుత్వ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా పంచాయితీ అధికారిగా, బదిలీ అయ్యారు. లక్కిరెడ్డి శ్రీధర్ శుక్రవారం నెల్లూరు జిల్లా డిపిఓగా బాధ్యతలు స్వీకరించారు.

## త్రిపురాంబికాలంకారంలో కామాక్షితాయి

**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి త్రిపురాంబికాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. ఈకార్యక్రమానికి గంగవరం కి చెందిన సింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఓ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి వ్యవహరించారు.



## కనకదుర్గా అమ్మవారి కుంభాభిషేకంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రాఘవరెడ్డి కాలనీలో వేంచేసిన శ్రీకనకదుర్గా అమ్మవారి ఆలయంలో కుంభాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు చెంబేటి ప్రసాద్,బండ్ల కొండయ్య, వింజం రామానాయుడు,చిలకా బాలకుమార్,పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**వింజమూరు, అక్టోబర్4ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీగంగా అన్నపూరేశ్వరి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అన్నపూర్ణాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ కర్తలు చిలమకూరి కోటేశ్వరరెడ్డి-రమణమ్మ కుటుంబ సభ్యులు అమ్మవారికి భాజా భజంత్రీల, బాణాసంచా మోతల నడుమ ఉభయాన్ని శివాలయానికి తీసుకువచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ భక్త బృందం పాల్గొన్నారు.





శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబర్4ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి శుక్రవారం సాయంత్రానికి 7100క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో 52.155టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎన్ఎఫ్‌సి కెనాల్‌కు 540కూ‍్యసెక్కులు, పెన్నా డెల్టాకు 2వేల క్యూసెక్కులు , కండలేరు వరదకాలువకు 8500క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 96.695మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**నెల్లూరు,అక్టోబరు4 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. రెండవరోజు ఆలయంలోని పూజా కైంకర్యాలకు ఉభయ కర్తలుగా ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నేత శేగు షణ్ముగరావు, సతీమణి వాణి, మహేంద్ర కుమార్, రాజ్మలక్ష్మీ, మహాలక్ష్మీ, భావజ్ఞలు వ్యవహరించారు. మూలవర్లకు చందన అలంకారం గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి తరించారు. సాయంత్రం శ్రీకృష్ణ గోదాదేవి కోలాట భజన మండలిల కోలాటం, భరతనాట్యం, కూచిపూడి, జానపదం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ కోట గురుబ్రహ్మం, ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నాయకులు, ఉభయకర్త శేగు షణ్ముగరావు, గౌరవాధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్‌లు మాట్లాడుతు శుక్రవారం అమ్మవారి ఉత్సవాల్లో బాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరిగా అమ్మవారికి అలంకరణ చేయటం జరిగిందన్నారు. శుక్రవారంఅమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావటం సంతోషంగా ఉందన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నా వారికి అవసరమైన అన్నీ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించటం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు యంపి ఆంజనేయులు, ప్రదాన కార్యదర్శి ఎన్.చిరంజీవి, కోశాధికారి వొమ్మిన జనార్ధన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, సహాయ కార్యదర్శి మునగా వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు హజరత్‌బాబు, సురేష్‌బాబు, రమేష్, వెంకటేశ్వర్లు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, తన్నీరు కిషోర్‌కుమార్, వెంకట జయప్రకాష్, వైడా క్రిష్ట ప్రియ, ఉత్సవ కమిటీ సభ్యులు సొమిశెట్టి నాగేశ్వరరావు, దుగ్గిశెట్టి అశోక్, సోములు, రాధ, శ్రీకళ, రాజశేఖర్ తదితరులు



# యుద్ద ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 4,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో డ్రైను కాలువల నిర్మాణం,భూగర్భ డ్రైనేజి పనులను పూర్తి చేసి వర్షపు నీరు నిల్వవుండకుండా చేసే ప్రణాళికతో పాటు అన్ని పార్కులలో వ్యాయామ,క్రీడా పరికారలను ఏర్పాటు చేసి పిల్లలందరూ వినియోగించుకునేలా చేయనున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ది శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు.పబ్లిక్ హెల్త్,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ స్థానిక 2,3,4 డివిజన్ల పర్యటనలో పూర్తి కాని డ్రైను కాలువలను గుర్తించామని,నగర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువలను నిర్మించి భూగర్భ డ్రైను విధానానికి అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.సండం బ్యారేజీ ద్వారా మంచి నీటి సరఫరా నగరంలోని అన్ని ప్రాంతాలకు జరిగేలా అధికారులతో మాట్లాడి ఆరు నెలల్లో సెద్ద సంఖ్యలో సిబ్బందిని కేటాయించి అన్ని పనులనూ పూర్తి చేయాలని ఆదేశించామని మంత్రి వెల్లడించారు.రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో సూచించిన అభివృద్ది పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికతో ఒకదాని తర్వాత మరొక పార్కునిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగరంలోని పలువురు ప్రతిపాతన మేరకు గ్రాండ్ ట్రంక్ రోడ్డులోని కొన్ని కూడళ్లలో అవసరమైన మేరకు పచ్చదనం,విద్యుత్ వెలుగులు,ఇతర అభివృద్ది సుంకరీకరణ పనులను చేపట్టి నిరంతరం పర్యవేక్షించే అభ్యర్థనను స్వాగతిస్తున్నామని మంత్రి అభినందించారు.రూరల్ నియోజకవర్గ పరిధిలోని డిడ్కో గృహాలకు అవసరమైన రోడ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే సూచనల మరకు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు.నగర వ్యాప్తంగా అన్ని డివజనుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ శ్రాంత ఉద్యోగి షేక్ ఖాసీం ప్రతినెలా తన పెన్షన్ నుండి 5 వేల రూపాయలు విరాళంగా ఇస్తానని ప్రకటించగా మంత్రి నారాయణ అతని సహృదయాన్ని కొనియాడారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ,డిప్యూటి మేయర్ రూప్ కుమార్,రూరల్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# దోపిడిలో నంబర్ వన్ గోవర్ధన్‌రెడ్డి

### కాకాణిని ఊచలు లెక్కపెట్టిస్తా
### రీచ్‌ల్లో రూ.91 కోట్ల దోపిడి

**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** ఇసుక అమ్మకాల్లో ఈ జిల్లాలోనే నెంబర్ వన్ స్థానాన్ని దోపిడిలో దక్కించుకున్న ఘనత ఒక్క కాకాణి గోవర్ధన్‌రెడ్డికే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్రకార్యాలయంలో చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరాయపాలెం, విరువూరురీచ్‌ల్లో రూ.91 కోట్ల దోపిడి తేలింది. ఇది పదో వంతు మాత్రమేనని సోమిరెడ్డి అన్నారు. వైసీపీ పాలనలో కాకాణి గోవర్ధన్‌రెడ్డికి తెలియకుడా సర్వేపల్లి నుంచి ఇసుక రేణువు కూడా కదిలే అవకాశమే లేదని ఆరోపించారు. ఐదేళ్లలో జరిగిన దోపిడిపై సమగ్ర విచారణ జరిగితే ఎన్ని వందల కోట్లు తేలుతుందో ఊహించలేమన్నారు. సూరాయపాలెం, విరువూరు రీచ్‌ల్లో గత ప్రభుత్వహయాంలో అక్రమ మైనింగ్ జరిగిందని అధికారులు నిర్ధారించారని ఆయన తెలిపారు. సూరాయపాలెం అధికారులు సర్వే చేసి రూ.54.70 కోట్లు పెనాల్టీ విధించారని ఆరోపించారు. అధికారుల విచారణలో 2,74,500 టన్నుల ఇసుకను అక్రమంగా తవ్వి తరలించినట్లు తేలింది అన్నాడు. విరువూరు రీచ్‌లోనూ అక్రమాలను నిర్ధారించి రూ.37 కోట్లు ఫెనాల్టీ వేశారని చంద్రమోహన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడ 185000 టన్నుల ఇసుకను దోచేశారని అధికారులు తేల్చారని తెలిపారు. రెండు రీచ్‌ల్లో కలిపి రూ.91.70 కోట్లు విలువైన ఇసుకను దోచేశారని నిర్ధారణ అయిందని పేర్కొన్నాడు. జేపీ వెంచర్త్‌సో కలిపి విరువూరుకు చెందిన వైసీపీ నేత బచ్చల సురేష్ కుమార్‌రెడ్డి(చిన్ని) అక్రమంగా ఇసుకని తరలించినట్లు తేలిందని విచారణలో వెల్లడైందన్నారు. అనుమతులు పొందిన చోట కాకుండా పరిధి దాటి వ్యవహారించి ఈ అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. 2022లో వచ్చిన వరదల కారణంగా కొలతలు వేయలేకపోయామని అధికారులు తప్పించుకున్నారని వివరించారు. ఒక్క ఇసుకే కాకుండా గ్రావెల్, మట్టి, క్వార్జ్ దేనిని వదిలిపెట్టకుండా దోచేశారని ధ్వజమెత్తారు. రైతుల పొలాలు సారవంతం చేసేందుకు క్యూబిక్ మీటర్ మట్టిని రూ.1కి ఇవ్వాలని గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవోను సైతం దుర్వినియోగం చేశారని, 5.75 లక్షల క్యూబిక్ మీటర్లకు రైతుల పేరుతో అనుమతులు పొంది సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువులోని గ్రావెల్ మొత్తాన్ని ప్రైవేటు లేఅవుట్లకు అమ్ముకున్నారని తెలిజేశారు. మట్టిలోనూ రూ.15 కోట్లకు పైగా దోపిడికి పాల్పడ్డారన్నారు. నిత్యం సూరాయపాలెం రీచ్‌లో రూ.100 కోట్ల దోపిడి అంటూ పాటపాడే కాకాణి గోవర్ధన్‌రెడ్డి దోపిడిపర్వం అధికారికంగా వెలుగులోకి వచ్చిందని వెల్లడించారు. ఎన్నికల ఫలితాలు వచ్చే రోజుకి ముందు ఆర్నెళ్లలోనే రూ.100 కోట్లకు పైగా దోపిడి జరిగిపోయిందని స్పష్టమైందని చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. నేడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిలా నోటికొచ్చినట్టు వాగడం లేదని, అలా వాగడం నాకు చేత కాదని, ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారులు ఇచ్చిన రిపోర్టులు షోకాజ్ నోటీసులు, సమాచారం హక్కు చట్టం ద్వారా పొందిన సమాచారంతోనే మాట్లాడుతున్నాని ఆయన అన్నారు. కాకాణి ఆదేశాలు లేకుండా సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువులతో పాటు కసుమూరు, రామదాసుకండ్రిక, ఈదగాలి నుంచి గ్రావెల్ ఎత్తేదమ్ము ఎవరికైనా ఉందా ని సోమిరెడ్డి ప్రశ్నించారు. మంత్రిగా గూడూరు నియోజకవర్గంలోని సిలికాను కూడా కాకాణి వదిలి పెట్టలేదన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన దోపిడిలో ఇప్పుడు 10 పైసలు భాగం మాత్రమే బయటపడిందని, ప్రజల సొత్తును సొంతం దోచేసిన కాకాణికి నిద్రలేచి నన్ను మా నాయకుడు చంద్రబాబునాయుడిని తిట్టే అర్హత ఎక్కడ ఉందన్నారు. కరోనా హౌస్‌లో కూర్చుని కలెక్షన్లు లెక్కపెట్టుకుంటూ సర్వేపల్లిని సర్వనాశనం చేసిన వ్యక్తి మాపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమ మైనింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగే వరకు ఊరుకోనని, కరోనా హౌస్ యజమాని కాకాణి కటకటాలు లెక్కపెట్టే వరకు వదలనని, దోచిన సొత్తును వడ్డీతో సహా కట్టించే వరకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించాడు.



# గంజాయి అక్రమంగా అమ్ముతున్న ముద్దాయిల ఆట కట్టించిన కోవూరు పోలీసులు

### 10 కిలోల గంజాయి , ఒక స్కూటీ స్వాధీనం

**కోవూరు,అక్టోబర్4 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో గంజాయిని అక్రమంగా అమ్ముతున్న వారిపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెల్లూరు డీఎస్పీ ఆధ్వర్యంలో కోవూరు సీఐ , కోవూరు ఎస్సై, వారి సిబ్బంది ఆకస్మికంగా ఈ దాడులు చేపట్టారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు మండలంలోని నందలగుంట గ్రామంలో ఉన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ప్లాట్ నెంబర్ 361 వద్ద కోవూరు నాగలకట్టకు చెందిన పసుపులేటి రవి, నారాయణరెడ్డి పేటకు చెందిన చీమకుర్తి సుజిత్‌లు అక్రమంగా గంజాయిని దాచి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఈ మేరకు ఆ ప్రాంతంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సీహెచ్ శంకర్ నారాయణ, షేక్ ముఫీద్, పసుపులేటి రవి, చీమకుర్తి సుజిత్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు 10 కిలోల గంజాయి, ఒక స్కూటీ, 4 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కోవూరు సర్కిల్ పరిధిలోని ఏ ప్రాంతంలో అయినా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నా.. నిల్వ ఉంచినా తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ తెలిపారు. అదేవిధంగా సీజ్ చేసిన సరుకుకు సంబంధించి ప్రభుత్వం ద్వారా వారికి తగు పారితోషకం కూడా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేసులో గంజాయి అమ్ముతున్న వారిని, కొనుగోలు చేసిన వారిని చాకచక్యంగా అరెస్టు చేసిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని , వీరందరికీ రివార్డుల కొరకు జిల్లా ఎస్పీకి సిఫార్సు చేయడం జరిగిందన్నారు.



# జిల్లాలో రైల్వేల అభివృద్ధికి పెద్దపీట వేయండి

**నెల్లూరు రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిధిలో రైల్వేల అభివృద్ధికి కృషి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇతర ముఖ్య అధికారులను కోరారు. శుక్రవారం విజయవాడ సత్యనారాయణపురంలోని ఈటిటి సెంటర్‌లో రాష్ట్రంలోని ఎంపిలతో దక్షిణ మధ్య రైల్వే నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో రైల్వే పరంగా ఉన్న వివిధ సమస్యలను మీటింగ్‌లో ప్రస్తావించారు. బిట్రగుంటలో ఉన్న రైల్వే భూములను సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులతో ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో రైల్వేలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బిట్రగుంట రైల్వేస్టేషన్ పరిధిలో దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైల్వే సెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 400 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదే విధంగా జాతీయ రహదారి 16కి ఆనుకుని ఉన్న బిట్రగుంటలో అభివృద్ధికి చాలా అవకాశం ఉందన్నారు. ఇక్కడ రైల్వే ప్రాజెక్టులు తీసుకువస్తే ఎంతో మేలని చెప్పారు. కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం 20 - 45 కిమీల దూరంలో ఉన్నాయని జీఎంకి వివరించారు. ఒక్కడ కార్యాలయ భవనాలు, రైల్వే క్వార్టర్స్, మెయింటెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు, గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎంపి వేమిరెడ్డి, జీఎంకు వివరించారు. 2022లో మంజూరైన పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, పనులు త్వరగా పూర్తి చేసేలా సదరు కాంట్రాక్టర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. పనులు పూర్తయితే ప్రయాణికులకు ఇబ్బందులు తొలుగుతాయని పేర్కొన్నారు. దాంతో పాటు నెల్లూరు పరిధిలో రైల్వే హాస్పిటల్ ఏర్పాటుపై పరిశీలించాలని సూచించారు. నెల్లూరు పశ్చిమ ప్రాంతానికి ఎంతో ముఖ్యమైన నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ స్థితిగతులపై ప్రస్తావించారు. భూసేకరణ ఆలస్యంగా జరుగుతోందని, దాన్ని వేగవంతం చేసి త్వరితగతిన నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే విజయవాడ - గూడూరు మధ్య ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనుల్లో వేగం పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. అదే విధంగా కోవూరు నియోజకవర్గంలో ఉన్న పడుగుపాడు రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి గత 8 నెలలుగా మూసివేయబడిందని, దాంతో ప్రయాణికులు ప్లాట్‌ఫాంలు మారేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే దాన్ని బాగు చేసి తిరిగి ప్రారంభించాల్సి ఉందన్నారు. రైల్వే స్టేషన్‌లో తాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య వేధిస్తోందని, వీటిని వెంటనే పరిష్కరించి ప్రయాణికులు అవస్థలు తొలగించాలని కోరారు. దాంతో పాటు అల్లూరు రోడ్డు, పడుగుపాడు, వెంకటేశ్వర పాలెం, తెట్టు - ఉలవపాడు, కొండాయపాలెం, వేదాయపాలెం వంటి రైల్వే, క్రాసింగ్‌ల వద్ద ఆర్వోబి, ఆర్‌యూబీలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఉలవపాడులో కృష్ణా ఎక్స్‌ప్రెస్, బిట్రగుంట విక్రమసింహపురి ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్, గూడూరులో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన జీఎం జిల్లాలో రైల్వే సమస్యల పరిష్కారానికి తప్పకుండా పనిచేస్తామని అన్నారు.



## వరద బాదితులకు 50 వేలు అందజేసిన మురళీధర్



**వెంకటాచలం అక్టోబర్ 4 ప్రభాతవార్త** విజయవాడ వరద బాదితలకు తన వంతు సహాయం క్రింద వెంకటాచలంలో పద్మావతి హోటల్ నిర్వాహకులు కుడితిపూడి,మురళీధర్ నాయడు,వెంకటేష్,నాయడు,అశోక్ కుమార్,శ్రీనివాసులు కలిసి సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమో హ న్రెడ్డికి 50 వేలు చెక్కును అందజేశారు.మురళీధర్ నాయ దును,తన సోదరలను సోమిరెడ్డి ప్రత్యేక అబినందించారు. విపత్తులు సంభవించినపుడు ఉదారంగా వ్యవహరించి వరద బాదితులకు అండగా నిలవాలని సోమిరెడ్డి సూచించారు.

## అక్రమంగా తొలగించిన ఆశ వర్కర్‌ని విధుల్లోకి తీసుకోవాలని కలెక్టరేట్ వద్ద రిలే దీక్షలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 4, ప్రభాత వార్త** కలిగిరి మండలం, రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్ పందిటి విజయమ్మని రాజకీయ తొలగించే విధంగా, అధికారులు పై ఒత్తిడి తెచ్చి, ఉద్యోగం నుండి తొలగించడాన్ని నిరసిస్తూ ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభమైయ్యాయి. ఈ రిలే దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కే రెహనా బేగం పూలమాలలు వేసి రిలే దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత మహిళ అయినా రావులకొల్లు ఆశ వర్కర్ పందిటి విజయమ్మ ఎటువంటి ఆరోపణలు లేకుండా గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నది. కేవలం ప్రభుత్వం మారిన తర్వాత, తెలుగుదేశం సర్పంచి రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా ఈమెను వేధిస్తూ, అధికారుల మీద ఒత్తిడి తీసుకుని వచ్చి అక్రమంగా తొలగించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యేని, జిల్లా కలెక్టర్‌ని కలిసి జరిగిన విషయం అంత చెప్పినా ఆమెకు న్యాయం చేయలేదు. గత రెండు నెలల నుండి దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆశ వర్కర్స్ ఆందోళన చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాలో ఉన్న మంత్రులు ఈ సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తున్నారు. ఒక దళిత మహిళ మీద ఇంత కక్షసాధింపు చర్యలు అధికార పార్టీ పాల్పడితే అది కూడా ప్రభుత్వానికే నష్టం. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు జిల్లా మంత్రులు స్పందించి ఆశా వర్కర్‌ని విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. విజయలక్ష్మి, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, జిల్లా కోశాధికారి మధుసూధన, సిఐటియు జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, కె. పెంచల నరసయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మేరీ, గౌసియా, ఉష, రేణుక, ఆదిలక్ష్మి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 4, ప్రభాత వార్త** భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి భవన నిర్మాణ కార్మికులు పనిముట్లతో, ప్రజలతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. తక్షణమే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, పి. సూర్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఇసుక ప్రజలకు అందుబాటులో లేదని అన్నారు. ప్రభుత్వ వైఖరి వల్ల ఇసుక కృత్రిమ కొంత ఏర్పడిందని అన్నారు. బ్లాక్ మార్కెట్‌లో ఇసుక దొరుకుతున్నదని అన్నారు. నగరంలో ఇల్లు కట్టుకునే వారికి ఇసుక కావాలంటే ఒక ట్రాక్టర్ ఇసుక 5 వేల నుండి 10 వేలు టిప్పర్ ఇసుక 25 వేల నుండి 60 వేల వరకు పెట్టి కొంటున్నారని అన్నారు. ఇసుక కావాలంటే అర్ధరాత్రి బుకింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అది కూడా అందరికీ అందని పరిస్థితిగా ఏర్పడిందన్నారు. ఇసుక కొరత వల్ల నిర్మాణ రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడిందని అన్నారు. నెల్లూరు నగరంలో అనేక సెంటర్లలో గుంపులు గుంపులుగా పనులు దొరకక నిర్మాణ రంగ కార్మికులు పొట్ట చేత పట్టుకుని పడిగాపులు కాస్తున్నారని అన్నారు. నిర్మాణ రంగ అనుబంధ వ్యాపారాల స్టీల్, సిమెంట్, పెయింటింగ్, ఎలక్ట్రికల్, ఫుడ్, హార్డ్వేర్ తదితర వ్యాపారాలు దివాలా తీసే పరిస్థితికి వచ్చాయని అన్నారు. అప్పులు పస్తులతో కార్మికులు బతుకుతున్నారని అన్నారు. రోజురోజుకి పరిస్థితి మరింత తీవ్రమవుతున్నదని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం 12 రీచ్‌లను గుర్తించినదని, ఆ రీచ్‌ల నుండి వందలాది టిప్పర్లు యదేచ్ఛగా అక్రమ రవాణా ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నదని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే భవన నిర్మాణ కార్మికులు, ప్రజలను తరలించి అక్రమ రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు. యుద్ధప్రాతిపదికన ఇసుక సమస్యలు జోక్యం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం సిపిఎం నాయకత్వం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్, చిరంజీవి, చెంగయ్య కత్తి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారులతో పేర్లు బోర్డులు



**విడవలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** మండల సంఘమిత్ర కార్యాలయం ఏపీఎం ఆత్మకూరుకు బదిలీ అయిన విషయం తెలిసిందే. నూతన ఏపీఎం కూడా రావడం జరిగింది. ఇప్పటి వరకు నూతన బోర్డు గాని బోర్డులో ఉన్న పేర్లు గాని మార్చకపోవడంతో కార్యాలయంకు వచ్చే పొదుపు మహిళలకు అనేక అనుమానాలు వెళ్లవెత్తున్నాయి. కార్యాలయంలో ఉన్న తప్పులను సరి చేయలేకపోతే మండలంలో ఉన్న వందల పొదుపు గ్రూపుల సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## తహశీల్దార్ హేమంత్‌కుమార్ ను సన్మానించిన టిడిపి నేతలు



**వరికుంటపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండల తహశీల్దార్ గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన పసుపులేటి హేమంత్‌కుమార్ ను శుక్రవారం వరికుంటపాడు గ్రామ నేతలు ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ హేమంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి బూత్ కన్వీనర్ పొద మాధవరావు, మాజీ ఉప సర్పంచ్ సుంకర రాధాకృష్ణ, సొసైటి మాజీ వైస్ ఛైర్మన్ ఆంద్ర శివరామిరెడ్డి నేతలు లింగం మాలకొండయ్య, నల్లగొర్ల వెంగళరావు, షేక్ పీరయ్య లు తహశీల్దార్ ను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనేక రకాల రెవిన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారించాలంటూ తహశీల్దార్ దృష్టికి టిడిపి నేతలు తీసుకువచ్చారు. ప్రతి సమస్యను త్వరలో పరిష్కారించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ హామి ఇచ్చారు.

## ఉదయగిరి డిపోను తనిఖీ చేసిన జోన్ 3 డైరెక్టర్



**ఉదయగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపోను ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ 3 డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు రీజనల్ మేనేజర్ మురళి రావు డిపో మేనేజర్ శ్రీనివాసులు తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆర్టీసీ డిపో ప్రాంగణం ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన విధానం నది పరివాక ప్రాంతాల్లో మొదలైందని అందుకు ముఖ్య కారణం మొక్కలు అని తెలిపారు. సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరారు. అర్టీసీ డిపోలో ప్రతి శాఖను పరిశీలించినాయన సిబ్బందికి పలు సూచనలు చేశారు ఆర్టీసీ డ్రైవర్లు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని ప్రయాణికుల మన బాధ్యత అని అన్నారు. సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్న సిబ్బందికి ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే సిబ్బంది ఎక్కువ అలసిపోకుండా ఉద్యోగం చేసే సంస్థకు దగ్గరగా ఉండేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు. జిల్లాలో ఉదయగిరి డిపో అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందని సంస్థకు సిబ్బంది డిపో మేనేజర్ లాభాలు వచ్చే విధంగా పాటుపడుతున్నారని అన్నారు. సిబ్బంది కొరకు రాబోయే రోజుల్లో మరింత ఉపయోగకరమైన పరిస్థితులను మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకరావాలని తాము కచ్చితంగా సమస్య పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు.

## ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ సహాయకులుగా వెంకటాద్రి



**వరికుంటపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులుగా కొల్లు వెంకటాద్రి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఓ మల్లికార్జున ను కలిసి జాయినింగ్ ఆర్డర్ ను అందజేశారు. ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి జిల్లా వెంకటగిరి ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తు బదిలీపై వరికుంటపాడు కు వచ్చి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయం లో నిరంతరం అందుబాటులో ఉండి విధుల పట్ల భాధ్యతగా వ్యవహరించి మండల ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తానన్నారు. ఆయన గతంలో ఇదే కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహించి ఉండడం వలన ఆయనకు మండల ప్రజలతో మంచి అనుబంధం ఉంది. సీనియర్ సహాయకులుగా భాధ్యతలు చేపట్టిన కొల్లు వెంకటాద్రిని ఉదయగిరి తాలుకా ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మతట్టు శ్రీహరి ఆయనను శాలువ, మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంఆర్సి డి.వి.రమణ తదితరుల పాల్గొన్నారు.

## గాయత్రిదేవి అలంకారంలో నాగారపమ్మ



**వరికుంటపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** దసరా ఉత్స వాలలో భాగంగా వరికుంటపాడు గ్రామంలో ఉన్న శ్రీ నాగారపమ్మ అమ్మవారు గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి విశేష పూజలందుకుంది. అలాగే తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలిసియున్న శ్రీ మానసాదేవి అమ్మవారు బ్రహ్మచారిణీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. మహిళలు భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వహకులు ఆలయాలను అత్యంత సుందరంగా పుష్పాలతో, విద్యుత్ దీపాలతో ఆలయాలను అలంకరించారు.

## బాధ్యతలు చేపట్టిన హౌసింగ్ ఎఇ రవికుమార్



**మర్రిపాడు, అక్టోబర్4ప్రభాతవార్త:** మర్రిపాడు మండల హౌసింగ్ ఎఇగా ఎం.రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మండల సమావేశ మందిరంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హౌసింగ్ విధి విధానాలపై అవగాహన కల్పించారు. మండ ఎపిఒ వెంకటనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వింజమూరు కార్యదర్శిగా శివకుమార్



**వింజమూరు, అక్టోబర్4ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ కార్యదర్శి వెడిచర్ల శివకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శివకుమార్ కోవూరు పంచాయతీ నుండి బదిలీపై వింజమూరుకు వచ్చారు. వింజమూరులో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులురెడ్డి బదిలీపై గుండెమడకలకు వెళ్ళారు. నూతన కార్యదర్శిని సచివాలయ కార్యదర్శులు నాగిరెడ్డి, నరేంద్ర, రమాదేవి, సందీప్‌లు కలిసి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా పై దృష్టి సారిస్తామన్నారు. కార్యాలయ సిబ్బంది బువ్వన వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, అక్టోబరు 4 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ కనుకుర్తి ప్రసాదరావు 6వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కనుకుర్తి మధుబాబు, సౌందర్‌రాజన్‌ల సహకారంతో కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన ప్రాంతంలో శుక్రవారం 80 మందికి ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కనుకుర్తి మధుబాబు, సౌందర్‌రాజన్‌ల తండ్రి 6వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆముదాలదిన్నె పంచాయతీ కార్యదర్శిని సత్కరించిన ఉప్పాల



**కావలి రూరల్, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె పంచాయతీ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుట్టుబోయిన శేషసాయి కృష్ణను ఆముదాలదిన్నె టిడిపి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పాల శ్రీనివాసులుగౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని వివిధ పరిస్థితులు గురించి ఒకరికొకరు చర్చించుకున్నారు.

## ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా తాళ్ళ నరసింహస్వామికి సత్కారం



**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతార్త** ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా తాళ్ళ నరసింహ స్వా మిని చేనేత ,దేవంగ నాయకులు ఘన సన్మానించారు. కెవి శేషయ్య, మన్నెముద్దు శ్రీనివాసులు, గుత్తి త్యాగ రాజు, చప్పరం మల్లికార్జున, జాతీయ దేవాంగ చేనేత నాయకులు కలిసి సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన పద్మశాలి కార్పోరేషన్‌లో తాళ్ల నరసింహస్వామిని నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడుకి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరికి ,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడు చేనేతకు ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమపథకాలు అమలు చేయడం హర్షనీయమని వారు ప్రశంసించారు.

## అల్లూరు ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన రజనీకాంత్



**అల్లూరు, అక్టోబరు 4 ప్రభాతవార్త** అల్లూరు ఎంపిడివోగా వి.రజనీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఓజిలి ఎంపిడివోగా పనిచేస్తున్న రజనీకాంత్‌ను అల్లూరు ఎంపిడివోగా నియమించారు. ఈ రోజు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపిడివో జ్యోతి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

## 50 మద్యం బాటిళ్లు పట్టివేత...వ్యక్తి అరెస్ట్

**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి పట్టణ పెద్దపవనిరోడ్డు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో 50 మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న జంపాని వెంకటేశ్వర్లను శుక్రవారం కావలి వన్‌టౌన్ ఎస్ఐ సుమన్ దాడి చేసి పట్టుకున్నారు. 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జంపానిని అరెస్ట్ చేశారు. కావలి బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన జంపాని వెంకటేశ్వర్లు మద్యం బాటిళ్లు తీసుకుని ఆటో కోసం నిరీక్షిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వన్‌టౌన్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ బాల త్రిపురా సుందరీ దేవిగా అంకాళ పరమేశ్వరీ



**వేపినాపి(రాపూరు), అక్టోబరు4ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లికి నిర్వహిస్తున్న 14 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ బాల త్రిపురా సుందరీ దేవిగాభక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు, పూలాంగి సేవనిర్వహించారు. పలు రకాలైన పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి అమ్మవారికి శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అలంకారం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని బాల త్రిపుర సుందరీ దేవిగావున్న అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైనపాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పర్యవేక్షకులు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, రావు శ్రీనివాసరావు, ఆలయ అర్చక స్వామి బి.రాజమోహన్ స్వామి తదితరులున్నారు.

## ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలి




**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని సిపియం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన ధర్నా చేపట్టారు. నూతన ఆర్డీవోవంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. ప్రస్తుత తెలుగుదేశ ప్రభుత్వం ఎన్నికలప్పుడు అధికారంలోకి వస్తే ఇసుకను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పైబడినా ఇసుక విధానం అమలు కాలేదన్నారు. దీనివల్ల ఇసుక కొరత ఏర్పడిందన్నారు. భవన నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. నిర్మాణ కార్మికులకు పనులు లేక ఉపాధి దెబ్బ తిని ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావలి పట్టణానికి చెందిన కార్మికులతో పాటు జలదంకి, కొండాపురం, బోగోలు, కావలి రూరల్ మండల గ్రామాల నుంచి ప్రతి రోజు భవన కార్మికులు వెయ్యి మందికి పైబడి పనుల కోసం పట్టణానికి వస్తున్నారన్నారు. పనులు చేసుకుని తిరిగి గ్రామాలకు వెళ్తుంటారన్నారు. ఇప్పుడు పనులు లేక కార్మికులు వచ్చి చాలా మంది ఇళ్లకు వెళ్తున్నారన్నారు. కార్మికుల కుటుంబాలకు జీవనాధారం కోల్పోయిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారం వచ్చిన తర్వాత మరొక మాట చెబుతూ కార్మికులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇక్కడి ఇసుక బెంగుళూరు, చెన్నైలకు తరలి వెళ్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచితంగా ఇసుకను అందజేయాలన్నారు. అలాకాని పక్షంలో సిపియం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజాందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు జి.మధుసూదన్‌రావు, పి.తిరుపాలు, డి.కృష్ణయ్య, మేడా వెంకటేశ్వర్లు, పి.శ్రీను, వి.బాబురావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో బ్రహ్మచారిణి అలంకారాన్ని దర్శించుకున్న భక్తులు



**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి శ్రీ దుర్గా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో నవరాత్రోత్స వాల సందర్భంగా శుక్రవారం బ్రహ్మచారిణి అలంకారాన్ని ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ చేశారు. ఉదయం 9 గంటల నుంచి అభిషేకార్చనలు, సాయంత్రం 6 గంటల నుండి నవకలశార్చన, బాలాజపం, నవావర్ణార్చన, బాలహోమం, బలిహరణకార్యక్రమాలు జరిగాయి. రాత్రికిదేవీ ఆలయఉత్స వంజరిగింది. భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## కావలి నూతన ఆర్డీవోను సత్కరించిన రెడ్‌క్రాస్ బాధ్యులు



**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి నూతన ఆర్డీవో వంశీకృష్ణను కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వంశీకృష్ణను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డి కావలి రెడ్‌క్రాస్‌కు 80 లక్షల రూపాయల పైన నిధులు సేకరించి అభివృద్ధికి పాటుపడ్డాడని కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్ నూతన ఆర్డీవోకు చెప్పి పరిచయం చేశారు. దీంతో ఆర్డీవో వంశీకృష్ణ కలికిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనేజర్ ప్రసాద్, సిబ్బంది పద్మావతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తారు డబ్బాల దొంగల్ని పట్టుకున్న పోలీసులు



**కావలి రూరల్, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామ సమీపంలో కావలి గ్రాండ్ డాబా దగ్గర ఎన్‌హెచ్ 16 పక్కన వున్న తారు మిక్స్‌ప్లాంట్‌లో వున్న తారు డబ్బాలను దొంగిలించిన కేసులో ముద్దాయిలను కావలి రూరల్ ఎస్ఐ సి.హెచ్.తిరుమలరెడ్డి, వారి సిబ్బంది అరెస్ట్ చేశారు. కావలి మండలం గౌరవరం సమీపంలో వీరిని పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుమలరెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లా యద్లపాడు మండలం సోలస గ్రామానికి చెందిన తిరుపతి శివయ్య, తిరుపతి హరికృష్ణలను పట్టుకుని వారి వద్ద నుండి లక్షా 50 వేల రూపాయలు విలువ గల తారు డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ముద్దాయిలను కోర్టుకు హాజరుపర్చి జైలుకు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు.

## కావలి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక అలంకారం



**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** దసరా శరనవరాత్రోత్స వాల సందర్భంగా కావలి పట్టణ కొత్తబజారులో వేంచేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు ఈ అలంకారాన్ని దర్శించుకుని తరించారు. ఉదయం, సాయంత్రం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాల వినియోగం చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ



**జలదంకి, అక్టోబర్4, ప్రభాతవార్త:** జలదంకి ఎంపిడిఒగ బ్రహ్మయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొండాపురంలో పనిచేస్తు ఇక్కడికి బదిలీ అయ్యారు. నూతన ఎంపిడిఒకు కార్యాలయ సిబ్బంది ఆహ్వానం పలికి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగ ఎంపిడిఒ మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమ అమలు, పర్యవేక్షణతో అర్హులకు న్యాయం చేస్తామని తెలిపారు. గ్రామల అభివృద్ధికి కృషిచేస్తామని వివరించారు.

## పలు ఆలయాల్లో అలంకారాలు

**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని గ్రామదేవత శ్రీశ్రీశ్రీ కలుగోళ శాంభవి ఆలయంలో దేవీ శరనవరాత్ర మహోత్స వాల సందర్భంగా ఈ నెల 4వ తేది నుంచి 12వ తేది వరకు అమ్మవారికి వేడుకలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారాన్ని భక్తులు దర్శించుకుని తరించారు. రాత్రి యాళివాహన సేవ జరిగింది.

**కావలి విష్ణాలయంలో:** కావలి విష్ణాలయ ఆవరణలో వేంచేసి వున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో శుక్రవారం ఆదిలక్ష్మి అలంకారాన్ని అనువంశిక అర్చకులు నారాయణం రామాచార్యులు చేశారు. మహిళలు సామూహిక పారాయణ చేశారు.

**కావలి బృందావనంలో:** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి బహ్మోత్స వాల సందర్భంగా శుక్రవారం ధ్వజారోహణ వైభవంగా జరిగింది. రాత్రి పెదశేష వాహన ఉత్స వం కనులవిందుగా సాగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## శాకాంబరి రూపంలో అంకమ్మ తల్లి



**విడవలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** విడవలూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లికి శరన్నవరాత్రి దసరా సందర్భంగా రెండు రోజు అమ్మవారికి పూజలు నిర్వహించారు. దసరా వేడుకల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం అర్చనలు వివిధ రకాల పండ్లతో అంగరంగ వైభవంగా అలంకరించారు. దీంతో అమ్మవారు శాకాంబరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించేందుకు భక్తులు ఆలయానికి చేరుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా పాశం శ్రీహరి రెడ్డి, నీరజమ్మ, సత్తివోలు సత్యం రెడ్డి, నిర్మల, తోట వెంకటేశ్వర్లు, శ్రీ వేణి, ఏనేటి సుధాకర్, పద్మావతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొర్నా గిరి పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవిగా రాపూరమ్మ తల్లి



**రాపూరు, అక్టోబరు4ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్స వాలలోబాగంగా అమ్మవారికి రెండవ రోజు శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగాఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సాయంత్రం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతోశోబాయమానంగా అలంకారం నిర్వహించి శ్రీ గాయత్రీ దేవి అలంకారం చేశారు.. పెద్ద ఎత్తున భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో వున్న రాపూరమ్మ తల్లిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా రాపూరు కాపువీధికి చెందిన వెలుగోటి శ్రీహరి రెడ్డి, పడమర వీధికి చెందిన సురేష్ యాదవ్‌లు వ్యవహరించారు.

## మహిళాలు వ్యాపారరంగంలో రాణించడం అభినందనీయమం



**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** మహిళలు వ్యాపారరంగంలో రాణించడం అభినందనీయమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ఇఆర్‌శారి మందిర్ ప్రారంభించిన సందర్భంగా వింజం జ్యోతిని ఆమె అభినందించారు. మహిళలు అభివృద్ది చెందేందుకు ప్రభుత్వం కూడా అన్ని విధాలా సహాయసహాకారాలు అందిస్తుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో వింజం నవీన్, రామానాయుడు, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, గుత్తా శ్రీనివాసులు, వింజం మహేష్‌నాయుడు, మైనార్టీనాయకులు షేక్. ఫర్వీనా, దొడ్ల కోదండరామిరెడ్డి, ఉసురుపాటి ప్రసాద్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చింతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**చేజర్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని యనమదుల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చింతామ్మ తల్లి సన్నిధిలో శుక్రవారంశ రన్నవరాత్రి మహోత్సవాలు రెండువరోజు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాలమ్మ తల్లి అమ్మవారికి నవరాత్రులు తొమ్మిది రోజులు 9 మంది ఉభయకర్తలు వైభవంగా నిర్వహించనున్నారు. అమ్మవారు విశేష పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో పొంగళ్ళు పొంగించి నైవేద్యాన్ని పెట్టి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకోడం ఇక్కడ ఆనవాయితీ. ఈఅమ్మ వారిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు తీరుతాయని భక్తుల అపార నమ్మకం, నవరాత్రి పదిరోజులు రాత్రి అమ్మవారి దేవాలయం నందు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అర్చకులు వెంకటేశ్వర్లు భక్తులకు తీర్ద ప్రసాదాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉభయకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా తిథి దేవత పూజ



**సంగం అక్టోబర్ 4 ప్రభాతవార్త** సంగం మండలంలోని తిరమనకొండపైన కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరదేవి కాశీవిశ్వే శ్వ రస్వామి వారి సన్నిధిలో విజయ దశమి శర న్నవరాత్రులు పురస్కరించుకోని రెండోవరోజు శ్రీలలితా రుద్ర మహా యజ్ఞం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో తిధి దేవత పూజా కార్యక్ర మాన్ని కన్నుల పండుగగా చేశారు. భక్తులనుద్దేశించి స్వామి ఉపన్యసించారు. సృష్టిలో సకల జీవులకు చైతన్య స్వరూఫిణి సృష్టి స్ధితి లయం ఆధారం శ్రీరా జరాజేశ్వరీ దేవత అని వివరించారు.

## సీతారామపురం ఎంపిడిఒగా భాస్కర్



**సీతారామపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త** మండలం ఎంపిడిఒగా బాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. బాస్కర్ ఎఎస్‌పేట మండలంలో విధులు నిర్వహిస్తు సీతారామపురం మండలానికి సాదరణ బదలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు ఉంటానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే బసినేపల్లి సచివాలయాన్ని పరిశీలించి, అక్కడ సిబ్బంది పని తీరు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజలు సమస్యలు వుంటే నేరుగా తన వద్దకు రావచ్చునని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమపథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందజేసి ప్రజాప్రతినిధుల సహాకారంతో మండలాన్ని అభివృద్ధి పధకంలో నడిపిస్తానని అన్నారు.

## ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా స్ధాయి సబ్ జూనియర్ బాలిబాలికల చెస్ చాంపియన్‌షిప్ ,ఎంపికలు 2024



**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** జిల్లా స్ధాయి అండర్ 15 ఓపెన్ ,బాలికల చెస్ ఛాంపియన్ షిప్ స్టౌన హౌస్‌పేటలోని శ్రీవికానంద జూనియర్ కళాశాలలో రాయ్ చెస్ అకాడమి ఆద్వర్యంలో ఈనెల 7 వ తేది నిర్వహించనున్నట్లు సెక్రటరీ పి మస్తాన్‌బాబు తెలి పారు. ఈపోటీలలో పాల్గోన దలచిన క్రీడాకారులు 1.1.2009 తరువాత జన్మించి వుండాలని సరైన జనన ధ్రువీకరణ పత్రాలు కలిగిన క్రీడకారులు ఈనెల 6 వ తేది లోపు జిల్లా కార్యదర్శి పి మస్తాన్‌బాబుకు సమర్పించి నమోదు చేసుకోగలని చెప్పారు. పూర్తి వివరాలకు 9848147889 నంబర్‌కి కాల్ చేసి తమ పేర్లను నామోదు చేసుకోవాలని అన్నారు. ఈపోటీలలో మొదటి నాలుగు స్ధానాలు సాధించిన క్రీడాకారులు రాష్ట్ర స్ధాయిసబ్ జూనియర్ చెస్ ఛాంపియన్ షిప్‌కు అర్హత సాధిస్తారని తెలిపారు.

## వైసిపి నేత మృతికి మండల కన్వీనర్ సంతాపం

**బిట్రగుంట, అక్టోబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన వైసిపి నేత పోతల రామారావు శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందడం పట్ల మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తీవ్ర సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానిగా వుంటూ వైసిపిలో చేరి కీలకంగా పనిచేశారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు.

## గాయత్రిదేవి అలంకారంలో కామాక్షిదేవి



**సంగం అక్టోబర్ 4 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీరాజరాజేశ్వరీ దేవిగా శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారు



**సీతారామపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సీతారామపురంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా రు. ప్రతి రోజు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుందని భక్తులందరు దేవాల యాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమీటి సభ్యులు పేర్కున్నారు.

## బ్రిడ్జి నిర్మించాలంటూ సబ్ కలెక్టర్‌కు వినతి



కందుకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త కందుకూరు నుండి కొండముడు సుపాలెం వెళ్లే రోడ్డులో ఎర్ర వాగు దగ్గర అండర్ పాస్ బ్రిడ్జి కావాలని సబ్ కలెక్టర్‌కి విన తిపత్రం ఇవ్వడం జరిగింది. తెలుగు యువత అధ్యక్షులు పొ ౚ పాటి మహేష్, కొండముడుసుపాలెం గ్రామ అధ్యక్షుడు మాదాల రవి, కొండ ల రావు, మోపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, తోకల శ్రీను, సీపీఐ పార్టీ సురేష్, సంబంధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు





**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని కాశీపాళెంలో ఉన్న ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయామానంగా అలంకరించారు. మొదటి రోజు రాత్రి కలశస్థాపనతో పూజా కార్యక్రమాలు ప్రారంబించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండా వేణుగోపాల్, సెక్రటరీ రమేష్, కమీటి మెంబర్లు పర్యవేక్షిస్తున్నారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## పీఎంపీ సేవలు అమోఘం



**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** ఏజెన్సీ, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ప్రధమ చికిత్సను చేయడంలో పీఎంపీలు అందిస్తున్న సేవలు అమోఘమని నెల్లూరు జిల్లా ది పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ కొనియాడారు. ఆదివారం ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రాజస్థాన్ జైపూర్ జనతా కాలనీలోని పీఎంపీ భవన్‌లో జాతీయ అధ్యక్షుడు ముఖేష్ అగర్వాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర కార్యాలయంను జైపూర్‌లో కొనసాగించుటకు తీర్మానించారు. జాతీయ స్థాయిలో పీఎంపీ అసోసియేషన్ పేరును క్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్‌గా మార్పు చేయుటకు తీర్మానించారు. అనంతరం జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జాతీయ నూతన అధ్యక్షులుగా ముఖేష్ అగర్వాల్(రాజస్థాన్), జాతీయ ప్రధాన కార్యదర్శిగా వీబీటీ రాజు(ఆంధ్రప్రదేశ్), జాతీయ కోశాధికారిగా సీఎస్ రావు(గుజరాత్) సీనియర్ ఉపాధ్యక్షులుగా ప్రదీప్ కశ్యప్(మధ్యప్రదేశ్), పాధ్యక్షులుగా ఆర్.ప్రకాష్(రాజస్థాన్), అరుణ్ కుమార్(ఢిల్లీ), శ్యామ్ సుందర్ పాఠక్(మధ్యప్రదేశ్), టి.ప్రభాకరరావు(ఆంధ్రప్రదేశ్), ఆర్‌పి బాయ్(ఉత్తర ప్రదేశ్), సహాయ కార్యదర్శులుగా కే.జనార్ధన్(ఆంధ్రప్రదేశ్), రంజిత్ సింగ్ చాబ్రా(మధ్యప్రదేశ్), బుద్య రబారీ (గుజరాత్), బన్వర్ సింగ్ పురోహిత్(రాజస్థాన్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శాఖవరపు వేణుగోపాల్, బళ్ళా శ్రీనివాస్, రెహమాన్ ఖాన్, దామోదర్‌రెడ్డి, ఏఆర్‌కే పరమేశ్వరులు, ఎం.జయరాం, ఎన్.సింహాచలం, పి.దేవా నందం, సుభాన్, గోరంట్ల శేషయ్య, గోపాల్ నాయుడులతో పాటు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. కోశాధికారి సీఎస్‌రావు వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## బాలికలు విద్యాబుద్దులు నేర్చుకొని ప్రయోజకులు కావాలి



**కావలి రూరల్, అక్టోబరు 4 ప్రభాతవార్త** బాలబాలికలు విద్యాబుద్దులు నేర్చుకుని ప్రయోజకులు కావాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. కావలి పట్టణ శాంతినగర్‌లోని జేమ్స్ చిల్డ్రన్ హోమ్‌ను శుక్రవారం సిఐ శ్రీనివాసరావు సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. వారికి బ్రేష్‌లు, పేస్టులు పంపిణీ చేసి మాట్లాడారు. బాలబాలికలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయన్నారు. కావలి లోక్అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ అనాధ పిల్లలు చదువుకునే ఇలాంటి హోమ్‌ని ప్రతి ఒక్కరు సందర్శించి ఆ చిన్నారులకు విద్యాబుద్దులు అందించడానికి తమవంతు కృషి చేయాలని కోరారు. ప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంతమేనేజర్ తనూజమెరిసి, చిల్డ్రన్స్ హోమ్‌నిర్వాహకురాలుమార్క్, ఎక్సైజ్‌సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లికి స్వర్ణ కిరీటం, బంగారు తాపడాలు అందజేసిన కమిటీ సభ్యులు



**కందుకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** అంకమ్మ తల్లి దేవాలయ పునఃనిర్మాణంలో భాగంగా మాజీ మంత్రి వర్యులు మానుగంట మహీధర్‌రెడ్డి సంకల్పంతో భక్తులు, దాతల సహకారంతో శ్రీ అంకమ్మ తల్లికి రూ.35 లక్షలు విలువైన బంగారు తాపడంతో రూపొందించిన స్వర్ణ కిరీటం, స్వర్ణ మకరతోరణం, స్వర్ణ పద్మపీఠం తదితర స్వర్ణాభరణాలను శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణవేణికి ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మంచిరాజు మురళి మోహన్, గాండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయ పర్యవేక్షకులుగా ఉషారాణి



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులుగా ఇందుకూరుపేట నుంచి బదిలీ అయి వచ్చిన ఉషారాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసున్న చంద్రశేఖర్ వింజమూరుకు బదిలీ కావడంతో ఉషారాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను కార్యాలయ అధికార సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీరాజరాజేశ్వరీ అలంకారంలో మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగాంగా అమ్మవారు రాజరాజేశ్వరీ అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారికి అత్యంత వేడుకగా పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. కార్యక్రమాలను కమీటి చైర్మన్ బండారు వేణుగోపాల్, కార్యదర్శులు సరాబువెంకట నాగేశ్వరరావు, అమర్తలూరు రాజా రమేష్, కమీటి సభ్యులు పర్యవేక్షించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా గ్రందిశేషయ్య, ఆదెమ్మ, దివం గత లక్ష్మయ్య జ్ఞాపకార్ధం భార్య వరలక్ష్మీ, కుమారులు వ్యవహా రిం చారు. కోడళ్ళు పూలంగిసేవ ,అమ్మవారికి బంగారు చీర అలంకరణ ప్రసాద వితరణ చేశారు.

## సిమెంటు రోడ్డు పనులు పరిశీలన



**సైదాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త** మండల పరిధిలోని మొలకలపూండ్ల గ్రా మ పంచా యతీలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధుల నుంచి రూ.15లక్షలతో చేస్తున్న సిమెంటురోడ్డు పనులను ఎంపీడీఓ పురు షొత్తం శివకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఆయన తోపాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఉన్నారు.

## ఎత్తిపోతల పథకంతో చెరువులకు నీరందించాలి



**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** రాపూరు మండలంలోని చెరువులకు ఎత్తిపోతల పథకం ద్వారా కండలేరు జలాలు అందించాలని భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడత రమేష్ శుక్రవారం తెలుగు గంగ ఎస్ఈకి ఆయన ఛాంబర్లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కండలేరు జలాశయం రాపూరు మండలంలోనే ఉన్న మండలంలోని పలు గ్రామాలకు సాగునీటి సౌకర్యం లేదని తెలిపారు. జలాశయం నిర్మాణం కొరకు మండలంలోని పలు గ్రామాలు ముంపునకు గురై అంతరించిపోయాయన్నారు. కండలేరు జలాశయం నుండి వెలుగోను పెద్ద చెరువు, సెట్టిగుంట చెరువు, కొండ చెరువు, సైదాబాద్పల్లి చెరువు, బొజ్జల పల్లి చెరువులకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటి సౌకర్యం కల్పించాలని, మండలంలోని రైతాంగం నిమ్మ సాగు మీద ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. వర్షాలు ఆధారంగా వీరు తమ పంట సాగు చేస్తున్నారని వర్షాభావ పరిస్థితుల్లో నిమ్మచెట్లు ఎండిపోతున్నాయని, అందువలన కండలేరు జలాలు తప్పనిసరిగా రాపూర్ మండలంలోని గ్రామాలకు అందించాలని వారు డిమాండ్ చేశారు.

## రవినాయుడుని సన్మానించిన బీద రవిచంద్ర



**నెల్లూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త** వైద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాతికార సంస్థ(శాప్) చైర్మన్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనిమిని రవినాయుడు ని విజయవాడ నగరం, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడిఎఫ్ సీఎంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర రవి నాయుడు ని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముత్తుకూరు ఎంపిడిఓగా నాగమణి



**ముత్తుకూరు, అగస్టు 4, ప్రభాతవార్త** ముత్తుకూరు ఎంపిడిఓగా నాగమణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలో భాగంగా మర్రిపాడు నుంచి ఇక్కడ రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఓ ప్రత్యూష కలిగిరికి బదిలీ అయ్యారు. కొత్తగా వచ్చిన ఎంపిడివో ఈఓపిఆర్డి హేమంత్‌తో పాటు పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, తులసి, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి



ముత్తుకూరు, అక్టోబర్ 4, ప్రభా త వార్త ముత్తుకూరు మండలంలోని ఆదాల నగర్, వెంకటాచలం మండలంలోని కురిచెర్లపాడు గ్రామాలలో మాజీ మంత్రి, జిల్లా వైసిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. అనంతరం అదాల నగర్‌లో ఇటీవల మరణించిన వైసిపికి చెందిన ప్రధాన కార్యకర్త శివకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరా మర్శించారు. శివ కుటుంబానికి అన్ని విధాల అండగా నిలుస్తామని హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి మరలా పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వైసిపికి తిరిగి మరలా మంచి రోజులు రానున్నాయని, ఎవరూ అధైర్యపడవల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. స్థానిక నాయకుడు కాటాబత్తిన వెంకట రమణయ్య కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరైయ్యారు. వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రిచ్ ఏర్పాటు చేయాలి సిపిఎం డిమార్



**విడవలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** మండలం ముదివర్తి గ్రామంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ ప్రభుత్వం చెప్పిన విధంగా ఉచిత ఇసుక వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పార్టీ నాయకులు తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ పెన్నా తీరం ఆరు కిలోమీటర్ దూరంలో అందుబాటులో ఉండే 40 కిలోమీటర్ దూరం ఇసుక రీచ్ ఏర్పాటు చేయడం సరికాదని ముదివర్తి గ్రామంలోనే రీచ్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక లేక ఎంతో మంది కూలీలు అనేక అకచాట్లు పడుతున్నారు. భవన నిర్మాణాలకు ఇసుక లేక కూలి కార్మికులకు జీవనోపాధి కోల్పోతున్నారు. వెంటనే ప్రభుత్వం ఉచిత ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. సుబ్బరాయుడు కె. వెంకటేశ్వర్, తలారి సురేష్, ఎం. వెంకటేశ్వర్లు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 42 రద్దు కోరుతూ మంత్రికి వినతిపత్రం



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల పదో న్నతులకు సమస్యగా మారిన జీవో నెంబర్ 42ను రద్దు చేయాలని కోరుతూ జీసీటీఏ , జీసీజీటీఏ నాయకులు శుక్రవారం పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాల సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 42 వలన రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యాపకులు సీనియారిటీ కలిగి ఉన్నప్పటికీ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందలేకపోతున్నారన్నారు. అదేవిధంగా లోకల్ క్యాడర్ కలిగిన ఎయిడెడ్ సిబ్బందిని, జోనల్ క్యాడర్ కలిగిన ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులతో కలిపే విధంగా అమలులో ఉన్న జీవో నెంబర్ 42ను రద్దు చేసి ఎయిడెడ్ సిబ్బందిని తిరిగి వారి వారి పూర్వ కళాశాలలకు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జీసీటీఏ కార్యదర్శి డాక్టర్ ఎం. వెంకట్రావు, అధ్యక్షుడు డాక్టర్ వి. శ్రీరామమూర్తి, జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి రామ్‌ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పశు అంబులెన్స్‌పై ప్రత్యేక సమీక్ష



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల కార్యాలయంలో శుక్రవారం పశు అంబులెన్స్‌పై కోవూరు , కొడవలూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పశు వైద్యులతో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువులకు సకాలంలో వైద్య చికిత్సలు అందించే నిమిత్తం పశు అంబులెన్స్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ పశు అంబులెన్స్‌కు సక్రమంగా పైలెట్ లేకపోవడంతో పశు పోషకులు ఈ అంబులెన్స్ సేవలను ఆశించిన మేర పొందలేకున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ అంబులెన్స్‌కు రెగ్యులర్‌గా పైలెట్‌ను నియమించేలా దృష్టి సారిస్తే పశు పోషకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అంబులెన్స్ సేవలపై ఆయా మండలాల్లోని పశు వైద్యులు పాడి రైతులకు అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో పశు వైద్యులు డాక్టర్ జ్యోతి సురేష్, డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ షబానా, డాక్టర్ వాణి శంకర్, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు పొందిన నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పం చాయతీ నేతాజీనగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళాకు 75 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుద్యోగ యువతసాంకేతిక అంశాలపైఅవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ కళాశాలలో ఇటువంటి జాబ్‌మేళాలు తరచుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇటువంటి అవకాశాలను నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూకు హాజరైన 75 మందిలో 43 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

## పెన్నాలో దూకి యువతి ఆత్మహత్య

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 4, ప్రభాతవార్త** ఏం కష్టం వచ్చిందో ఏమోగాని, పట్టభద్రురాలైన ఓ యువత పెన్నా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక ట్రైలర్స్ కాలనీకి చెందిన ఆషా (21) డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటుంది. గురువారం ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ఆషా సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి మస్తాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెన్నా నది బ్యారేజీ సమీపంలో ఓ యువత మృతదేహం తెలియాడుతుండడంతో స్థానిక సమాచారం మేరకు చేరుకున్న సంతపేట పోలీసులు మృతదేహాన్ని నదిలో నుండి వెలికి తీయించారు. మూతి కనిపించడం లేదని ఫిర్యాదుపై ఆమె తల్లిదండ్రులను పిలిపించగా మృతదేహం ఆషాదిగా గుర్తించారు. ఉదయాన్నే పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించి సంతపేట సిఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టారు.

## భార్య చేతిలో భర్త హతం

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 4, ప్రభాతవార్త** మద్యానికి బానిసైన భర్త చేతిలో కన్న కొడుకుని కాపాడుకునే క్రమంలో తన భర్తపై దాడి చేయడంతో అతను మృతి చెందాడు. చిన్న బజార్ పోలీసుల సమాచారం మేరకు మెక్లిన్స్ రోడ్డులో షేక్ సుభాని (48) కౌసర్‌బేగం దంతులు నివాసముంటున్నారు. ముగ్గురు సంతానం సుభాని సోఫాలు కుట్టుకుంటూ కుటుంబాన్ని పోషించుకోసాగారు. ఆరు నెలలుగా నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి బార్య, కుమారులతో గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి సుభాన్ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడసాగాడు. పెద్ద కుమారుడు ముజాజ్ అడ్డుపోవడంతో కోపోద్రిక్తుడైన సుభాన్ రోకలిబండతో ముజాజ్‌పై దాడికి యత్నించగా కౌసర్ బలవంతంగా రోకలిబండను లాకొంది. అక్కడే ఉన్న కత్తితో కుమారుడిని పొడవపోతుండగా కౌసర్ రోకలిబండతో భర్త తలపై బలంగా మోదింది. సుభాన్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు మృతుని చిన్న కుమారుడు ఇలియాజ్ శుక్రవారం చిన్న బజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వర రావు కేసు దార్యప్తు చేస్తున్నారు.

## ఎంపిడిఓకు ఘన సన్మానం



**విడవలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** విడవలూరు ఎంపిడిఓ నగేష్ కుమారి నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్తివోలు సత్యం రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఎంపిడిఓగా విడవలూరుకు రావడం సంతోషకర విషయమని ఎంపిడివోను అభినందించారు.

## ఏవో బాధ్యతలు చేపట్టిన రమణమ్మ



**విడవలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** స్థానిక ఎంపిడివో కార్యాలయం నూతన ఏవోగా సిహెచ్ వెంకట రమణమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో రావడం జరిగింది. ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యంరెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ ఎల్లవేళలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.

బాలాత్రిపుర సుందరి దేవి అలంకారంలో నాగవరపమ్మ


























**కోవూరు, అక్టోబం4 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పూలంగి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వడ్డిపాలెం గ్రామస్తులు వ్యవహరించారు. ఈ సందర్భన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా చేపట్టారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, పి. మల్లికార్జున్‌రెడ్డి, జి. ప్రసాద్, తదితరులు ఉన్నారు

## భవాని అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** కోవూరు రైల్వే రోడ్డు ప్రాంతంలో వెలసి ఉన్న కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్యకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో మాన్యాసపూరక రుద్రాబిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులచే లలితా సహస్ర పారాయణం చేపట్టారు. వారం అమ్మవారు భవాని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పి. జ్వాల రామయ్య–శ్యామలమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు , కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, హరి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, , పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కలశాల ఊరేగింపు



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉభయకర్తలు వడ్డిపాలెం గ్రామస్తులు వేకువజామునే మహిళలు ఎర్రచీరలు ధరించి 108 కలశాలతో ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల విచిత్ర వేషాలతో స్థానిక వడ్డిపాలెం నుంచి కోవూరు ప్రధాన రహదారి మీదుగా దేవస్థానం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్వాహక కమిటీసభ్యులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒ.మల్లికార్జునరెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, అక్టోబం4 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్యకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు సోమవారం అమ్మవారు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రామానికి ఉభయకర్తలుగా పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నీరజమ్మ, ఫణికుమార్‌రెడ్డి, స్వర్ణలతలు వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, భక్తులు ఉన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించాలి



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** ఎండీయూ వాహనాల ద్వారా కార్డుదారులకు రేషన్ అందించే వారు ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించాలని తహసీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని కోనేటికయ్యలు ప్రాంతంలో రేషన్ సరుకులు అందిస్తున్న ఎండీయూ వాహ నాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సరుకులను సకాలంలో కార్డుదారులకు అందించేలా వాహన డ్రైవర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్డుదారులతో రేషన్ పంపిణీకి సంబంధించిన పలు విషయాలను ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఉద్యోగులతో ఎంపీడీవో శ్రీహరి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ పర్యవేక్షకులుగా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లుగా, టైపిస్టులుగా బాధ్యతలు చేపట్టిన ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరిఅన్నారు. నిరంతరం కొనసాగించేలా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ డి. సురేష్, జూనియర్ అసిస్టెంట్ వై. రాధ, టైపిస్ట్ బి. సురేష్‌బాబు ఉన్నారు

## కోవూరు ఏఎస్సైగా వి. శ్రీనివాసులు



**కోవూరు, అక్టోబర్4 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్ స్టేషన్ ఏ ఎస్సైగా ఆత్మకూరు నుంచి బదిలీ అయి వచ్చిన వి. శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై పోస్టు ఖాళీగా ఉం డడంతో ఈ మేరకు ఆయన శుక్ర వారం బాధ్యతలు స్వీకరించి కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి , ఎస్సై రంగనాథ్ గౌడ్‌లను కలిశారు.

## టిడిపి నేతలు రాత్రిళ్ళు ఇసుక బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు
### తహసిల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా




**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ఇసుక ఉచితంగా ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి గోపాల్ పాల్గొన్నారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడస్తున్న తన ఎన్నికల వాగ్దానాంలో ఇచ్చిన ఉచిత ఇసుక హామిని నేటికి అమలు చేయలేదన్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ రంగం కుంటుపడుతుందని అన్నారు. 2 లక్షలా 50 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఉచిత ఇసుక విదానం వెంటనే ప్రవేశపెట్టాలని అన్నారు. సిపిఎం నాయకులు ముత్యాల గురునాథం మాట్లాడుతు ఇసుక సామాన్యుడికి దొరకడం లేదు. టిడిపినాయకులు మాత్రం బ్లాక్‌లో ఇసుక అమ్ముకుంటున్నారని ఆరోపించారు. తెలుగుదేశం నాయకులు రాత్రిళ్ల ఇసుకను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు మాత్రం ఏమి చెయ్యలేక దీని పరిస్థితులలలో ఉన్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఉద్యమం తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, పార్టీనాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, విస్సా మునుస్వామి, గరికపాటి సురేష్, షేక్ జానీభాషా, జానరామయ్య, షేక్ మునీర్ అహ్మద్, బాలుకోటయ్య, షేక్ ఖాదర్‌భాషా, దత్తశ్రీకోటయ్య, బంటేరు ప్రభాకర్, కందికట్టు వెంకటరమణయ్య, శేషయ్య, ఇందురుపల్లి రమణయ్య, సిఐటియు ,సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పిల్లి మాణిక్యరావుని కలిసిన నాయకులు



**కందుకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పిల్లిమాణిక్యరావుని విజయవాడలోని లిడ్ క్యాప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, వలేటివారిపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి



**కందుకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** కొండముడుసుపాలెం నిర్మాణంలో ఉన్న హైవేపై హై లెవల్ బ్రిడ్జిని నిర్మించేలా హైవేఅధారిటీస్‌కు సూచించాలని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి టీడీపీ నాయకులు పొడపాట మహేష్ వినతిపత్రం అందజేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని, లేనియెడల పలు ప్రమాదాలకు హైవే నెలవుగా మారే అవకాశం ఉందని ఆయన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి వివరించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

## మాణిక్యాలరావుని సన్మానించిన బీద రవిచంద్ర



**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త–వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యాలరావుని శుక్రవారం తాడేపల్లిలోని పిల్లి క్యాంపు కార్యాల యంలో శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేసి తెలుగుదేశం పార్టీ బీద రవిచంద్ర సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపిడిఓగా నగేష్ కుమారి బాధ్యతలు



**విడవలూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త** విడవలూరు ఎం పిడిఓగా నగేష్ కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సింగరాయకొండ నుండి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాటాల్లడుతూ మండల ప్రజల సమస్యలను తమ దృష్టికి రాగానే వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అన్ని శాఖ అధికారులు ఎంపిడివో కార్యాలయంచేరుకుని ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరిం చారు.

## 11తో సరిపెట్టిన మారని జగన్ బుద్ధి



**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త–వైద్యం** వైసీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి గత ఎన్నికల్లో 151కి సీట్లకి 11సీట్లు ఇచ్చి ప్రజలు గద్దె దింపినా ఇంకా జగన్‌కి బుద్ధి రాలేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నాడు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకర్ల సమావేశంలో వాకాటి నారాయణరెడ్డిమాట్లాడుతూ కేంద్ర మంత్రి భారీ పరిశ్రమల సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ శనివారం ఉదయం 10గంటలకు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటారని, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు దాదాపు 13,42,700 సభ్యత్వం తీసుకున్నారని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. అదే విధంగా నెల్లూరు జిల్లాలో 54000 పైగా సభ్యత్వ నమోదు అయిందని, ఇంకా పెంచే విధంగా మండల నాయకులు, కార్యకర్తలు కష్టపడుతున్నారని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్డీఏ ఇచ్చిన హామీలు కావచ్చు, చంద్రబాబు నాయుడు ఇచ్చిన మామీలు కావచ్చు ఏమి జరగడం లేదని ఆయన అనడం చాలా సిగ్గుగా ఉందని ఆయన అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఓపికి లేదా 115 రోజుల్లోనే సూపర్ సిక్స్ హామీలన్ని కూడా నెరవేరుస్తారా... వేచి చూడండి మీరు ఏం చెప్పారు మీరు ఇచ్చిన హామీలన్ని ఏమయ్యాయి అని ఆయన నిలదీశారు. ఒక పక్క విజయవాడలో సిటీ మొత్తం నీటిలో మునిగిపోతే మీరేం చేశారు అని ప్రశ్నించారు. రాత్రికి రాత్రి అభివృద్ధి అయిపోతుందా...? రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి ఆర్థికంగా అప్పులు చేసి రాష్ట్రానికి అప్పులు కూడా ఇచ్చే అవకాశం లేకుండా చేశారు. నీ పాలనలో ఇసుక అమ్మేశావ్, మైనింగ్ దోచేశావు, మద్యం ఏరులై పారింది. త్వరలోనే నీ పాపాలన్నీ బయటకు వస్తాయని, అప్పుడు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఇకనైనా ఓపిక పట్టండి రెండు సంవత్సరాలు.. ఈ రోజు పోలవరాన్ని ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్తామన్నారు. అది అభివృద్ధి కాదు, వంద రోజుల్లో అభివృద్ధి చేయడం వీలవుతుందా కాబట్టి దయచేసి ఆలోచించండి రాబోయే రోజుల్లో కూడా నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకుపోతారనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నానని నారాయణ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర సెల్స్ ఇన్‌ఛార్జీ సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయ్ కుమార్, యరబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌ఖుమార్, జోనల్ ఓబీసీ మోర్చా ఇన్‌ఛార్జీ ముక్కు రాధాకృష్ణ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిణి, ఆఫీస్ సెక్రటరీ కుప్ప ప్రసన్న, ఓబీసీ రాష్ట్ర సోషల్ మీడియా కోకన్వీనర్ సుధీర్, బీజేపీసీనియర్ నాయకులు రోశయ్య, రంగరాజన్, రాములు, కొత్తూరు మండల అధ్యక్షులు వీరాస్వామి, బాలాజీ నగర్ మండల ప్రధాన కార్యదర్శి మింగాకిరణ్ , సోషల్ మీడియా కన్వీనర్స్ ముని సురేష్, పిడుగు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో బాధ్యతలు స్వీకరణ



**బిట్రగుంట, అక్టోబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.సుబ్రమణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. ఈయన ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో కొడవలూరు మండలం నుండి బోగోలు మండలానికి బదిలీ అయి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడివో అమిరిశెట్టి వెంకట సుబ్బారావు కొడవలూరు మం డలానికి బదిలీ అయిన విషయంవిధితమే. నూతన ఎంపిడివోకు కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

## కావలి నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణ



**కావలి, అక్టోబరు 4 ప్రభాతవార్త** కావలి నూతన ఆర్డీవోగా వంశీకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను సత్యసాయి జిల్లా కదిరి నుంచి కావలి ఆర్డీవోగా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీవో వి.కె.శీనానాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వంలో రిపోర్టు చేసుకోవాలని ఉత్తర్వులు వెలువడటం తెలిసిందే. కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు.

## ఈనెల 7నుండి "షార్" ఆద్వర్యంలో అంతరిక్ష వారోత్సవాలు



**నెల్లూరు, అక్టోబరు4 ప్రభాతవార్త–విద్య** సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(షార్) ఆధ ్వర్యంలో ఈనెల 7నుండి మూడు రోజులపాటూ అంతరిక్ష వారోత్సవాలు–2024ను నిర్వహించనున్నామని షార్ శాస్త్ర వేత్త శ్రీకంఠ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాతావరణంలోవచ్చే మార్పులు, స్తితి గతులపై విద్యార్డులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్డులు, జూనియర్ కళాశాల, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్డులు 10వేల మంది వరకు పాల్గొంటారిని అంచనావేస్తున్నామన్నారు. విద్యార్డులతోపాటూ పురవాసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చుని తెలిపారు. నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో7వ తేదీ ప్రారంభమైయ్యే వారోత్సవాల్లో మంత్రి నారాయణ, షార్ చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లు పాల్గొననున్నారని తెలిపారు. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతు ఈ అంతరిక్ష వారోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పిచేందుకు ఈనెల 6న ఉదయం నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్ నుండి స్పేస్‌వాక్ ను నిర్వహించనున్నామని అందరూ పాల్గొని దీనిని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఏజిఎం శ్రీధర్, మురళీ, కిషోర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో నాగరాభివృద్ధి



**నెల్లూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త–వైద్యం** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నగరాన్ని పక్కా ప్రణాళికతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నగర నియోజకవర్గ పరిధిలోని 3,4,5 డివిజన్లో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిష్టం మేరకు ఓ మాస్టర్ ప్లాన్ ప్రకారం నెల్లూరును సమగ్ర అభివృద్ధి చేస్తానని మాటిచ్చారు. డివిజన్లలో పర్యటించినప్పుడు కొన్ని ప్రాంతాల బాగుంటే మరికొన్ని ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నది గుర్తించామని తెలిపారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను వెంటనే శుభ్రపరిచాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించామన్నారు. అదే విధంగా ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెట్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. దోమల వృద్ధికి అపరిశుభ్ర ప్రదేశాల్లో కారణమని, అలాంటి ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా నెల్లూరు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో అవగాహన లేకుండా కాలువల నిర్మాణం వల్ల ఎందుకు ఉపయోగపడని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో వారు నిర్మించిన డ్రైన్లకు కంట్యూనేషన్ లేకపోవడంతో ఆయా ప్రదేశాల్లో అపరిశుభ్రత వాతావరణం ఉంటుందని చెప్పారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రణాళికా ప్రకారం డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. తద్వారా చిన్న డ్రైన్ల నుంచి మెయిన్ కెనాల్‌కు మురికి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. సింహపురి ప్రజలకు సుపరిపాలన అందిస్తూ, నెల్లూరును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను ప్రతినిత్యం ఆయా డివిజన్ల నాయకులు, అన్ని శాఖల అధికారులతో తాను ఎక్కడ ఉన్న ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రమ క్రమంగా సమస్యలన్నింటిని పరిష్కరించుకుంటూ నెల్లూరును అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడమే ధ్యేయంగా ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటామని తెలియజేశారు.

## బాలాత్రిపురసుందరి అలంకారంలో అన్నపూర్ణేశ్వరి



**వింజమూరు, అక్టోబర్4ప్రభాతవార్త:** వింజమూరులోని ప్రసన్నారెడ్డి నగ ర్‌లో వేంచేసియున్న అయ్యప్ప స్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలత్రిపుర సుందరి అలంకారంలో అన్నపూర్ణేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. తొలిరోజు ఉభయకర్తలు ఓంన మశ్శివాయ భక్త బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు , అలంకరణలు గావించారు. బాలాత్రి పుర సుందరి అమ్మవారిని ప్రార్థిస్తే మన మనసు, బుద్ధి ఆమె ఆధీనంలో ఉంటాయ న్నారు. మానసిక బాధలను తొలగించి సౌఖ్యాన్ని కలిగిస్తుందని పెద్దలు చెబుతారు. పూర్వం బండాసురుడు అనే రాక్షసుడు తపస్సు చేసి మరణం లేకుండా వరం పొంది అతని 30మంది పిల్లలతో కలసి లోకాన్ని హింసించసాగాడని , అతని ఘోరాలను తట్టుకోలేని దేవతలు శ్రీమహావిష్ణువును ఆశ్రయించడంతో బండారుసురుడుని శిక్షించగలిగేది ఆదిపరాశక్తి మాత్రమే అంతమొందించగలదని తెలిపారని, దేవతల మొరవిన్న లలితా త్రిపుర సుందరి యుద్ధానికి బయలుదేరి బండారుసురుడును సంహరించిందని అమ్మవారిని భక్తితో కొలిస్తే త్వరగా ప్రసన్నం కావడమే కాక జ్ఞానం , సంపదలను అనుగ్రహిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మెన్ కరకల మాలకొండారెడ్డి, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చేబ్రోలు వసంతరావ్, నూరం వెంకటేశ్వర్లురెడ్డి, ఆలయ కార్యదర్శి కొండా సుధీర్, వెలుగోటి కృష్ణ, కోశాధికారి కొంకల శ్రీనివాసులురెడ్డి, పూర్ణచంద్రరావ్, పైడాల రామిరెడ్డి, శ్రీకర్ల రమేష్, సుమంత్‌రెడ్డి, మెట్టుపల్లి మురళీరెడ్డి, కె.మురళి, ఇ.శ్రీనివాసులు, భక్తులు పాల్గొన్నారు.

## లార్వా సర్వేను పరిశీలించిన డాక్టర్ ఎం శివ కల్పన



**ఉదయగిరి, అక్టోబర్ 4,ప్రభాతవార్త:** గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉదయగిరి పట్టణంలో గల శ్రీనగర్ కాలనీ, సింగనపల్లి వీధి,సినిమా హాల్ సెంటర్లలో జరుగుతున్న లార్వా సర్వేను వైద్యాధికారిని డాక్టర్ ఎం శివ కల్పన శుక్రవారం పరిశీలించారు. ఆ వీధి వాసులతో సమావేశమై ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ నీరు నిల్వ చేరి లార్వా అభివృద్ధి చెందుటకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా తదితర వ్యాధులు ప్రబలే దానికి ఆస్కారం ఉంటుందని ఆమె తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రతిరోజు ప్రతి గృహమును పరిశీలించి లార్వా ను గుర్తించి వాటిని డిస్పోజల్ చేయాలంటూ తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్త పరిచారు. కొన్ని గృహములలో లార్వాను గుర్తించి సిబ్బంది ద్వారా తొలగించారు. ముఖ్యంగా మురికి గుంటలలో నీరు నిల్వ చేరి దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అందువలన మురికి కాలవులను శుభ్రపరచాలని పంచాయతీ సిబ్బందికి తెలిపారు. అనంతరం వైద్య బృందం నిర్వహిస్తున్న వైద్య శిబిరంను పరిశీలించి కొంతమంది వ్యక్తులను పరీక్ష చేసి వారికి చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు కలసపాటి వెంకటసుబ్బయ్య, ఆరోగ్య సహాయకులు జి శ్రీనివాసులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి



**రాపూరు, అక్టోబరు4ప్రభాతవార్త** ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వసవీ కన్యకా పరమేశ్వరీ దేవి శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా రెండవరోజైన శుక్రవారం అమ్మవారికి శ్రీ గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహా నివేదన సమర్పణ చేశారు. సాయత్రం అమ్మవారిని పలురకాలైన పుష్పాలతో శోబాయమానంగా తీర్చిదిద్ది అమ్మవారికి శ్రీ గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలాంగీ సేవ నిర్వహించారు. తదుపరి వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్ర నామ పారాయణం, భజనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.